# మాతృస్పర్శ

కథ

కప్పగంతుల మల్లికార్జునరావు

**ఊ**రంతా తిరిగొచ్చి ఉస్సూరంటూ కుక్కిమంచంలో కూలబడింది రాజమ్మ.

ఆమెకు అర్జంటుగా రెండువందల రూపాయలు కావాలి! వాటిని సంపాదించటం ఎలా?

అప్పటికే మోహన్‌బాబును అడిగింది. సుదర్శనాన్ని అడిగింది. సూర్యనారాయణను అడిగింది. ఇస్మాయిల్‌ని అడిగింది. అనసూయను అడిగింది. మేరీమాతను అడిగింది. కోటయ్యనూ, కొండయ్యనూ అడిగింది. కులాలూ మతాలూ, పేదలూ ధనికులూ అన్న తారతమ్యం లేకుండా అడగాల్సిన వాళ్ళందరినీ అడిగింది. కాదు యాచించింది.

'అంత డబ్బు ఎందుకూ?' అందరూ కారణం అడిగేరు.

ఆమె అబద్ధాన్ని చెప్దామనుకుంది. కానీ నోటినుంచి నిజమే వచ్చింది.

'నా కొడుకు వాసు స్కూలు జీతం కట్టాలి. రేపటిలోగా కట్టకపోతే పేరు తీసేస్తారట. స్కూలుకు రానివ్వరట!"

"రెండొందల రూపాయల ఫీజా? ఏ స్కూల్లో?"

ఆ స్కూలు పేరు విని అసూయతో వారు బిగుసుకు పోయారు.

వాళ్ళ పిల్లలకెవరికీ ఆ స్కూల్లో సీటు రాలేదు.

ఆఫ్టరాల్ టిఫిన్ కేరియర్ మోసే రాజమ్మ కొడుకు అంత గొప్ప స్కూల్లో చదవటమా?

'రాజమ్మా, ఏ విషయంలోనైనా తాహతెరిగి ప్రవర్తించాలి. మింగ మెతుకు లేదు మీసాలకు సంపెంగి నూనె అన్నట్లు- రెక్కాడితే కానీ డొక్కాడని నువ్వు నీ కొడుకును అంత గొప్ప స్కూల్లో చేర్పటం ఎందుకు? మునిసిపల్ స్కూల్లో చేర్పు. ఫ్రీగా చదువు చెప్తారు!"

అంతా తన బీదరికాన్ని ఎగతాళి చేసినట్లు అనిపించిందామెకు.

ఏం? బీదల పిల్లలు మంచి స్కూల్లో చదవకూడదా?

డబ్బున్న వాళ్ళకే మంచి చదువా?

అలాగనుకున్నా డబ్బున్న వాళ్ళందరికీ ఆ స్కూల్లో సీటురాదే?



రెక్కాడితే గానీ డొక్కాడని నువ్వు నీ కొడుకును అంత గొప్ప స్కూల్లో చేర్పటం ఎందుకు? మునిసిపల్ స్కూల్లో చేర్పు. ఫ్రీగా చదువు చెప్తారు?"

వాసు తెలివితేటలను ప్రదర్శించి సీటును సంపాదించాడు.

తన దరిద్రం వాడి అభివృద్ధికి అడ్డం కావాలా?

అలా వీల్లేదు. డబ్బును ఎలాగోలా సంపాదించవచ్చు.

కానీ ఎక్కొచ్చే మొక్కల్ని తుంచేయ కూడదు.

ఆమెకు భర్త గుర్తుకొచ్చాడు.

తన జీవితం గుర్తుకొచ్చింది.

ఇంతలో వాకిట్లో కారు ఆగిన శబ్దం విన్పించింది.

అటు చూస్తే వాసు...

'అమ్మా, వీరెవరో నీతో మాట్లాడ్డామని వచ్చారు చూడు'

'ఎవరు వాళ్ళు?'

'సినిమావాళ్ళు. నాకు వేషం ఇస్తారట'

-----------

-----------

వాకిట్లో సైకిల్ 'గణగణా' మోగింది.

పాలవాడు తను వచ్చినట్లు మురికి వాడలో అందరికీ తెలపడానికి అలా బెల్ మోగిస్తాడు. ఆ గంట సరిగ్గా తొమ్మిది గంటలకు మోగుతుంది.

సినిమా వాళ్ళు వాసుకు ఆరుగంటలకల్లా ఇంట్లో దింపుతామన్నారు.

ఆమెకు ఆరాటం ఎక్కువయింది. కాళ్ళు ఇంట్లో నిలవలేదు.

ఆ టౌన్ పక్కన గోదావరి ఉంది. అందువల్ల ఆ చుట్టు పక్కల గ్రామాలు సస్యశ్యామలం. ఎటు చూసినా పచ్చటి తివాచీ పర్చినట్లుగా వరిపైర్లు... కొబ్బరిచెట్లు... పిల్ల కాలువలు!

సినిమా వాళ్ళు దమ్మిడీ ఖర్చులేకుండా కెమెరాల్లో బంధించుకోటానికి అనువైన దృశ్యాలు ఎన్నెన్నో!...

సినిమా షూటింగ్‌లకని ఆ ప్రాంతాని కొచ్చిన వాళ్ళంతా ఆ టౌన్‌లోనే మకాం వేస్తుంటారు. మధ్య మధ్య టౌనులో వున్న కాలేజీలనీ, రోడ్లనీ, పార్కులనీ, మురికివాడల్నీ కూడా వాళ్ళు ఉపయోగించుకొంటుంటారు!

రాజమ్మ ఆ ఊళ్ళో షూటింగులు జరగటాన్ని చాలాసార్లు చూసింది. అందుకు అనువుగా వున్న స్పాట్స్ ఆమెకు చాలా వరకు తెల్సు.

ఆమె కాళ్ళు ఇల్లు దాటి బయటకి అడుగు పెట్టాయి. రోడ్డుమీద పరుగెడుతున్నట్లు నడుస్తున్నాయి.

వాసు రోజూ తొమ్మిది గంటలకల్లా పడుకొంటాడు.

తెల్లవారు ఝామున లేచి చదువు కొంటాడు.

తెల్లవారేక కాలకృత్యాలు తీర్చుకుని మళ్ళీ చదువు కొంటాడు.

తొమ్మిది గంటలకల్లా అన్నంతిని కేరియర్ తీసుకొని స్కూలు కెళ్తాడు. తొమ్మిదిన్నర కల్లా స్కూల్లోపల ఉంటాడు.

తొమ్మిదిన్నరకు గేట్లు మూసివేస్తారు

ఒకవేళ తెరిచివున్నా తొమ్మిదిన్నర తర్వాత ఎవరు లోపలికి రారు. అది ఆ స్కూలు నేర్పిన క్రమశిక్షణ!

తొమ్మిదన్నరకు ప్రార్థన. ప్రార్థనలో లీడింగ్ పార్ట్ వాసుదే. వాసు మంచి గాయకుడు.

వాసుకు ఈ షూటింగ్ వల్ల రాత్రి నిద్ర చెడుతుంది. తెల్లవారు ఝామున లేవలేడు. కనుక చదువు చెడుతుంది.

కనీసం రేపు తొమ్మిదిన్నరకు స్కూలు కయినా వెళ్ళగలడా?

చదువుకునే పిల్లవాడిని డబ్బుకు ఆశపడి షూటింగ్‌కు పంపించి తాను పొరపాటు చెయ్యలేదు కదా?

ఛీ! ఈ దరిద్రం ఎంత నికృష్టమైనది? మనిషి చేత ఇష్టంలేని పనులను చేయిస్తుంది.

రాజమ్మకు భర్త గుర్తుకొచ్చాడు.

----------

----------

## రిషీ ఉబలాటం



స్వర్గీయ అంజాద్‌ఖాన్ కొడుకు 'షాదాబ్' కూడా చిత్రరంగ ప్రవేశం చెయ్యడానికి సిద్ధమవుతున్నాడు.

ఈ సన్నాహాల్లో భాగంగా అన్నట్టు ఎంతో లావుగా వుండే అతను ఇప్పుడు 'స్లిమ్'గా తయారయ్యాడు.

అది చూసిన రిషీకపూర్ పెరుగుతోన్న 'కాయాన్ని' తగ్గించుకుని కుర్ర హీరోలా కనబడాలని ఉబలాటపడుతూ 'షాదాబ్'ని 'స్లిమ్' అయ్యే రహస్యం ఏంటని అడిగాట్ట!


అయితే త్వరలో మరింత 'స్లిమ్'గా వుండే రిషీని చూడబోతున్నామా?

- మౌర్య.

రాజమ్మభర్త పేరు కబురుదాసు.

అతనికి కండబలం వుంది. కానీ అతను శారీరక శ్రమతో కూడిన, ఏ పనినీ చేయలేడు. అతనికి చాతకాదు.

చిన్నప్పటినుంచీ అతను పాటలు




'అమృత్ కిరణ్' కార్టూన్స్ పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కార్టూన్

పాడేవాడు. కాళ్ళకు గజ్జెలు కట్టుకొని ఆడేవాడు.

‘ఒరేయ్. ఈ ఆటలూ పాటలూ నీకు అన్నం పెట్టవురా వెధవా! నాలుగు అక్షరమ్ముక్కలు నేర్చుకో బాగుపడతావు’ ఎలిమెంటరీ స్కూల్లో వుండగా వాళ్ళ ఊళ్ళోని టీచరు నారాయణ ప్పంతులు చెప్పేడు. చిన్నపంతులూ చెప్పేడు.

అయినా దాసుకు అక్షరమ్ముక్క ఒక్కటీ రాలేదు.

‘ఇక ఈ వెధవకు చదువురాదు. ఆటపాటల్లోనైనా అఖండుడవుతాడేమో! ఎవరు చూడొచ్చారు? అవే నేర్పించు బాగా. రేపటినుంచి స్కూలుకు పంపకు. వాడిపేరు కొట్టివేస్తున్నాం.’ ముగ్గురు పంతుళ్ళూ కలసి దాసు తండ్రికి చెప్పేరు.

అయితే ఆ గ్రామంలో దాసుకు శాస్త్రీయ సంగీతం, భరతనాట్యం, కూచిపూడి నాట్యాలు నేర్పే వాళ్ళెవరున్నారు?

భజనలు, కోలాటాలు, చెక్క భజనలునేర్చుకొన్నాడు.

వాటిల్లో ఆ ఊరికే కాక ఆ చుట్టు పక్కల గ్రామాలన్నింటిలోనూ మొనగాడనిపించుకున్నాడు.

కోలాటం బృందాన్నీ, చెక్క భజన బృందాన్నీ, భజన బృందాన్నీ తయారు చేసాడు. శృత పాండిత్యంతో కొత్త పాటలకు బాణీలు కట్టేడు.

అతనికి ఎక్కడెక్కడినుంచో పిలుపులు వచ్చేవి. అక్కడికెళ్ళి ప్రదర్శనలిచ్చేవాడు. అదే అతని జీవనోపాధి అయింది.

ఒకసారి ప్రభుత్వం వారే ఏవో ఉత్సవాలు జరుపుతూ అతడిని హైదరాబాద్‌కు ఆహ్వానించారు. ప్రదర్శన తర్వాత అతడిని సన్మానించారు. మాట్లాడమన్నారు.

అక్కడికొచ్చిన వారంతా విద్యావంతులు. తను వారిముందు ఏం మాట్లాడ గలడు? నోరు పెగల్లేదు. అంతా ఎగతాళిగా నవ్వేరు.

అలాగే వాళ్ళు ఏవేవో కాగితాలిచ్చి సంతకాలు పెట్టమన్నారు.

అందులో ఏం రాసుందో అతనికి తెలియదు. బొటనవేలు ముద్ర నొక్కి వాళ్ళు ఇచ్చింది తీసుకొని బయట పడ్డాడు.

అప్పుడు తెలుసుకున్నాడతడు విద్యలేనిదే ఎంతటి కళ కూడా రాణించనీ. విద్య కళాకారుడికి శోభనిస్తుందనీ.

త్వరలోనే అతడికి మరో విషయం కూడా తెల్సివచ్చింది.

జానపదకళల్ని మాత్రమే నమ్ముకుని కుటుంబాన్ని పోషించుకోటం కష్టం.

కళాకారుల్ని అందరూ పొగుడుతారు. కానీ వారి ఆర్థికస్థితిని పట్టించుకోరు. ఆర్థిక లాభాలన్నీ ‘కళావ్యాపారు’లే కొట్టేస్తుంటారు.

అతనొకసారి టౌన్‌లోని ఒక స్కూల్లో చెక్కభజన ప్రోగ్రాం ఇచ్చాడు. స్కూళ్ళకీ కాలేజీలకీ సినిమా తారలనీ, సినిమా గాయకులనీ పిలవటం గొప్పగా భావిస్తున్న రోజుల్లో... తన ప్రోగ్రాం ఏర్పాటు చేసిన ఆ స్కూలుమీద మొదట్లోనే అభిమానం కలిగింది.

అతను స్కూలును నిశితంగా పరిశీలించాడు.

విశాల ప్రదేశంలో నిర్మించిన స్కూలు అది. పూల మొక్కలతో, ఫల వృక్షాలతో పచ్చగా కళకళ లాడుతోంది.

తొమ్మిదిన్నరకు స్కూలు ప్రారంభమయింది. ప్రార్థన జరిగింది. పదింటికి క్లాసులు ప్రారంభమయ్యాయి. స్కూల్లో పిల్లలున్నట్లే లేదు. క్లాసుల్లో పాఠాలు తప్ప, అంతా నిశ్శబ్దం. ఒక్క పిల్లవాడు బయట కన్పించలేదు.

‘స్వామీ. ఇక్కడ ఏం పాఠాలు చెప్తారు? అన్ని స్కూళ్ళల్లో చెప్పిన చదువులే చెప్తారా?’

‘చదువంతా అదే చెప్తాం. చదువుతోపాటు సంస్కారాన్నీ నేర్పుతాం! ఆటలు ఆడిస్తాం. పాటలు పాడిస్తాం. ఇంగ్లీషు రైమ్స్ చెప్తాం. ఇంగ్లీషులో మాట్లాడటం నేర్పుతాం. భారత భాగవతాల్లోని తెలుగు పద్యాలు నేర్పుతాం సాయంత్రం మీరే చూస్తారు గదా?”

ప్రోగ్రాంకు ముందు పిల్లలు తమ తమ ప్రతిభను ప్రదర్శించారు.

ఇంగ్లీషు పద్యాలు ఎంతబాగా చెప్పారో సంస్కృత శ్లోకాలు కూడా అంత మాధుర్యంగా చదివేరు.

దాసుకు ఆ పిల్లల్ని చూస్తుంటే ముచ్చటేసింది.

## మమత ఉవాచ




‘ఇప్పుడున్న హీరోయిన్లలో ఏ హీరోయిన్ బాగా డాన్స్ చేస్తుంది’ అని మమతా కులకర్ణిని అడిగితే- ‘మాధురీ దీక్షిత్’ అని ఠక్కున చెబ్తుంది.

“ముఖ్యంగా డాన్స్‌లో మాధురీ చేతుల కదలికలు ఎంతో స్పష్టంగా చక్కగా వుంటాయి. అదే శ్రీదేవిని తీసుకోండి..... ఆమె చేతులూపుతూ డాన్స్ చేస్తూంటే ‘ఇడ్లీ-సాంబార్’ తింటున్నట్టుగా వుంటుంది.” అంటుంది మమతా కులకర్ణి.

మరి తను డాన్స్ చేస్తే ఎలా వుంటుందో?

-మౌర్య.




‘అమృత్ కిరణ్’ కార్టూన్స్ పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కార్టూన్

ఎప్పటికైనా తన బిడ్డను ఈ స్కూల్లో చేర్పించాలి.

'స్వామీ. మీ స్కూల్లో మావంటి వాళ్ళ పిల్లల్ని కూడా చేర్చుకొంటారా?'

'కులమత విచక్షణ లేకుండా ఎవరినైనా చేర్చుకొంటాం. కానీ పిల్లాడు ప్రతిభావంతుడయి ఉండాలి. చదువుపట్ల గౌరవం ఉండాలి. ధనవంతుల దగ్గర వసూలుచేసే ఫీజు కన్నా బీదల దగ్గర తక్కువ వసూలు చేస్తాం.'

'అయితే మా పిల్లవాణ్ణి మీ స్కూల్లో చేర్పిస్తాను. చేర్చుకొంటారా?"

'తీసుకురండి! చూద్దాం'

'వాడికింకా రెండేళ్ళే. మూడేళ్ళు నిండాక తీసుకొస్తాను'

కానీ అతనికి ఆ అదృష్టాన్ని భగవంతుడు ఇవ్వలేదు.

ఎక్కడో చెక్కభజన ట్రూప్‌తో వెళ్ళి ప్రదర్శన ఇచ్చి, వ్యాన్‌లో తిరిగి వస్తూండగా వ్యానును లారీ గుద్దింది. ఆ యాక్సిడెంట్‌లో దాసు చనిపోయాడు.

వాసుకు బడికి వెళ్ళే వయస్సు వచ్చాక రాజమ్మకు భర్త చనిపోతూ చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి.

'నాకు చదువేలేదు. కానీ నేను చదువు విలువ తెల్సుకొన్నాను. నా బిడ్డను బాగా చదివించాలను కొన్నాను. మంచి స్కూలును కూడా సెలెక్ట్ చేశాను! కానీ వాడి దురదృష్టం? నాకిలాగయింది. వాడిని ఎలా పెంచుతావో ఏమో!"

"మీ కోరిక ప్రకారం వాడిని మీరు అనుకున్న స్కూల్లోనే చేర్పిస్తాను. బాగా చదువు చెప్పిస్తాను. నా మాట నమ్మండి.'

భర్త చివరిసారిగా చిరునవ్వు నవ్వేడు.

తన మాటనమ్మి ఆనందంతో భర్త నవ్వేడా? లేక తన మాటల్ని నమ్మకుండా ఎగతాళిగా నవ్వేడా? ఆమెకు అర్థం కాలేదు.

కొడుకు చదువుకోసం ఆమె గ్రామం వదిలి ఆ టౌన్‌కు వచ్చింది.

తను ఒక కళాకారుడి భార్య. దాసు డబ్బు లేనందుకు ఎప్పుడైనా బాధపడేవాడు. కానీ తానొక గొప్ప కళాకారుడినని ప్రతిక్షణం గర్వించేవాడు ఎంత హుందాగా బ్రతికేడు?

ఇప్పుడు పొట్ట పోసుకోనుకోవటానికి పాచిపనులు చేయటానికి సిద్ధపడ్తే దాసుకు అది ఎంత అగౌరవం? అలాంటి పని తాను చేయదు.

అయితే ఆమె అదృష్టం బాగుండి ఎవరో ఆమెకు ఉపాధి చూపేరు.

ఒక పెద్ద ఆఫీసులో పని చేసేవాళ్ళకు, ఆమె, వాళ్ళ ఇళ్ళ నుంచి, మధ్యాహ్నం భోజనం కేరియర్లు తట్టలో పెట్టుకొని మోసుకొస్తుంది.

వాళ్ళిచ్చే జీతం గౌరవంగా తాను బ్రతకటానికి చాలు.

వాసును స్కూల్లో చేర్పటానికి స్కూలు కెళ్ళింది. అప్పుడు తెల్సిందామెకు – ఆ స్కూల్లో పిల్లల్ని చేర్చటం ఎంత కష్టమో? పల్లెటూళ్ళో పంచాయితీ స్కూల్లో చేర్పించినట్లు కాదు. మహా మహా కార్లు ఉన్నవారే బయట చెట్టుకింద నిలబడ్డారు! మొహాలు వేలాడేసుకొని తెచ్చిన బిడ్డల్ని తీసుకొని వెనక్కి తిరుగు ముఖం పట్టారు.

కానీ బయటికొచ్చినప్పుడు వాసు మొహం ఆనందంతో వెలిగిపోయింది.

'నాకు స్కూల్లో సీటిచ్చారమ్మా. ఇదిగో కాగితం. రేపు వచ్చి జీతం కట్టాలి.'

'ఎంత?'

కాగితం చూసి చెప్పేడు వాసు. ఆమె గుండె గుభేలు మంది. రాత్రంతా కంటి మీదికి నిద్ర రాలేదు.

అయినా మర్నాడు వాసుతో స్కూలు కెళ్ళింది. ఎలాగో ప్రిన్సిపాల్ గదిలోకి వెళ్ళింది.

'అయ్యా, నేను బీదదాన్ని. నా భర్త కళాకారుడుగా ఎంతో ఖ్యాతి ఆర్జించారు. కాని డబ్బు సంపాదించలేదు. అయినా, నా బిడ్డ ఈ స్కూల్లోనే చదవాలన్నది ఆయన కోరిక. నా బిడ్డకు మీరు సీటును ఇచ్చారు. కానీ మీరడిగినంత జీతం నేను కట్టలేను.

ప్రిన్స్‌పాల్ ఆమెను కూర్చోబెట్టి వాసుకు సంబంధించిన వివరాలను పరిశీలించాడు.

'అమ్మా నీ భర్త ఎవరు?'.

చెప్పింది రాజమ్మ.

'ఓహో! అతనా! గొప్ప కళాకారుడు. పాపం చనిపోయాడా? అమ్మ, నీ బిడ్డ ప్రతిభావంతుడు. నీ భర్త మాకు నచ్చిన జానపద కళాకారుడు. అయినా జీతం లేకుండా ఎవరికీ చదువు చెప్పడం మా పాలసీ కాదు. కనుక నీ బిడ్డ జీతం విషయంలో నేను ఇవ్వగలిగినంత కన్సెషన్ ఇస్తాను. అంగీకారమయితే వాసును మా స్కూల్లో ఆనందంగా చేర్చుకుంటాను.'

ప్రిన్స్‌పాల్ అప్పుడు చెప్పిన మొత్తం కూడా ఆమె శక్తికి మించిందే. అయినా ఆమె అంగీకరించింది.

## కవిత



### అభి'మానం'

చిత్తుకాగితా లేరుతున్నారని
వాళ్ళ బ్రతుకులు చెత్తనుకోకు!
ఆకలితో అంగలార్చుతున్నారని
అభి'మానాన్ని' అమ్ముకుంటారనుకోకు!

- మొగలి స్వామిరాజ్
చందూర్.



'అమృత్ కిరణ్' కార్టూన్స్ పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కార్టూన్

ఆ స్కూల్లో చేరిన ఆరు నెలల్లోనే వాసులో వచ్చిన గొప్పమార్పును ఆమె గుర్తించి ఆనందించింది. వాడిలో ఆత్మ విశ్వాసం, ఆనందం తొణికిసలాడుతోంది.

కానీ... డబ్బు...డబ్బు...

ఎప్పుడూ స్కూల్లో జీతం బకాయీనే.

ఆమె ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చింది.

పిల్లవాడి కోసం తను నాలుగిళ్ళలో పాచిపని చేసైనా ఎక్కువ డబ్బు సంపాదించాలి.

సరిగ్గా ఆ నిర్ణయం ఆమె తీసుకొన్నప్పుడే సినిమా వాళ్ళొచ్చారు.

'అమ్మా నేను సినిమా కంపెనీ ప్రొడక్షన్ మేనేజర్ ని. మేం ఈ ఊళ్ళో షూటింగ్ చేస్తున్నాం. అరగంటపని- అయిదొందలు ఇస్తాం.'

ఆమెకు అయిదు వందల కోట్లు కళ్ళ ముందు కదలాడాయి. మిగతా ఏ విషయాలూ స్ఫురించలేదు. అప్పటికే కొడుకు వైపు చూసింది.

'నువ్వు వెళ్ళమంటే వెళ్తానమ్మా. నీ ఇష్టం.'

'అయితే వెళ్ళు. కానీ అరగంటలో రావాలి,'

'ఏ కెందుకమ్మా? ఆరుగంటలకల్లా మీ అబ్బాయిని కారులో తీసుకొచ్చి నీకు అప్పగించే పూచీ నాది కదా! ఇదిగో అడ్వాన్సు - రెండొందలు'

----------

----------

ఆమె కాళ్ళు చాలా చోట్లు తిరిగాయి. కళ్ళు చాలా ప్రదేశాలని వెదికాయి. నీరసపడిన కాళ్ళూ, నిరాశచెందినకళ్ళూ ఆమెను ప్రిన్సిపాల్ గారి ఇంటికి తీసుకెళ్ళాయి.

ప్రిన్సిపాల్ ఆమె చెప్పిందంతా విన్నాడు.

'చాలా తప్పుపని చేసావమ్మా. సినిమా వాళ్ళ



## నగ్మా

పెద్దింటల్లుడు సినిమా ద్వారా బాలీవుడ్ నుంచి ఇక్కడికి దిగుమతి అయిన నగ్మాను తెలుగుకు పరిచయంచేసిన వ్యక్తి దివ్యభారతి.

తన అందచందాలతో నెంబర్ వన్ పొజిషన్‌కు పోటీపడ్డ నగ్మా,నక్సెస్‌లకన్నా వేగంగా తన రెమ్యునరేషన్ పెంచడం వల్ల సినిమా అవకాశాలను కోల్పోవల్సి వచ్చింది. ఇంగ్లీష్‌పత్రికల్లో తెలుగు హీరోయిన్లని ముఖ్యంగా విజయ శాంతిని పరోక్షంగా కామెంట్ చేసి, తీరా ఖండించాల్సి రావడంతో అది ఉత్తరాది పత్రికల సృష్టి అంది. ఏమో లోగుట్టు...

ఉజ్వల

మాటల్ని నమ్మేవా? వాళ్ళు చెప్పేదొకటి, చేసేదొకటి. రాజకీయ వేత్తల్లో కొందరుకాకపోతే కొందరినైనా నమ్మవచ్చేమో కానీ సినిమా వాళ్ళను మాత్రం నమ్మకూడదమ్మా! కనిపించిన వాళ్ళందరినీ ఉపయోగించు కోటమే వాళ్ళకు తెలుస! వాళ్ళు అక్కడెక్కడో ఊరిబయట పాడుబడిన పెద్ద బంగళాలో సెట్లేసి షూటింగ్ చేస్తున్నారట. ఈ రాత్రి షూటింగ్ అయిపోవాలిట! నీ బిడ్డనే కాదు చాలా మంది పిల్లల్ని షూటింగ్‌కని తీసుకెళ్ళేరట. ఏంచేస్తున్నారో ఏమో! పద వెళ్దాం- అక్కడికి ఈ రాత్రి పూట నువ్వు ఒక్కదానివి ఎలా వెళ్తావ్?"

పాడుబడ్డ బంగళా.. దీపాల కాంతులతో పట్టపగల్లా ప్రకాశిస్తోంది. కార్లూ... లారీలూ... జనరేటర్లూ... అంతా హడావుడిగా ఉంది.

"నువ్వు లోపలికెళ్ళి వాసును తీసుకురామ్మా. నేను కార్లోనే ఉంటాను.

ఆమె లోపలి కెళ్తాంటే ఎవరో ఆపేరు.

'ఎవరమ్మా నువ్వు?'

'వాసు తల్లిని'

'వాసెవడు?'

'వాసు తెలీదా? సినిమాల్లో వేషం ఇస్తామని తీసుకొచ్చారు గదా?'

'ఓహో! స్కూలు కుర్రాడా? ఈవేళ షూటింగ్ కని చాలామంది కుర్రాళ్ళు వచ్చారు. ఆ గుంపులో ఒకడన్నమాట! వస్తాడు. అలా కూర్చో! లోపలికెళ్ళటానికి పర్మిషన్ కావాలి. ప్రొడక్షన్ మేనేజర్ బిజీగా ఉన్నారు'

'పిలు అతడిని'

'ఏవమ్మోవ్. హీరోయిన్ ననుకొంటున్నావా ఆజ్ఞాపిస్తున్నావు. నయం, దర్శకుడినో, ప్రొడ్యూసర్ నో పిలవమన్నావు కాదు! వెళ్ళు, వెళ్ళమ్మా,"

అతడు రాజమ్మను నెట్టేడు. రాజమ్మ క్రింద పడింది. ఏదో కొట్టుకొని తలనుంచి రక్తం కారసాగింది. రాజమ్మ ఒక్కసారిగా బెబ్బులిగా మారింది.

'నువ్వెంత? నీ ప్రొడ్యూసర్, డైరక్టరెంత? నా కొడుకును తీసుకుపోకుండా ఎవరడ్డం వస్తారో చూస్తాను!'

ఆమె ఆ వ్యక్తిని తోసుకుని లోపలికెళ్ళింది.

లోపలి కెళ్ళగానే ఆమెకు కనబడిన దృశ్యం-

దూరంగా పెద్ద పెద్ద కొండలున్నట్లు ఒక పెద్ద పెయింట్-

ఆ కొండకు దిగువున ఏక్సిడెంట్ అయి పడివున్న ఒక బస్సు-

ఆ బస్సుకు ఈ పక్కన జనం...


మధ్యలో చిన్న చిన్న పిల్లలు... కొందరు వచ్చినట్లు పడి ఉన్నారు.

ఎవరో మూలుగు తున్నట్లు ధ్వనులు...

అంతా భీభత్సంగా ఉంది.

'ఏం జరుగుతున్నదిక్కడ?'

'కన్పించడం లేదూ? పిల్లల స్కూలు బస్సు కొండమీద లారీ గుద్దుకుని కింద పడింది. చాలా మంది పిల్లలు చచ్చిపోయారు. కొందరికి



తీవ్రమైన గాయాలు అయ్యాయి. బస్సులో హీరోయిన్ కొడుకున్నాడు. అతడు కన్పించటం లేదు. అతడి కోసం ఇంత వరకూ గాలింపు జరిగింది. ఆ దృశ్యాన్ని షూట్ చేసేరు. ఇప్పుడేం షూట్ చేస్తారో నాకు తెలియదు. అదుగో హీరోయిన్...'

రాజమ్మ హీరోయిన్‌ను పట్టించుకోలేదు. ఆమె కడుపు పుత్రుడికోసం దహించుకు పోతోంది. గుండె మండుతోంది. కళ్ళు వాసుకోసం వెతుకుతున్నాయి.

చనిపోయిన వాళ్ళలో వున్నాడో? దెబ్బలు తగిలిన వాళ్ళలో వున్నాడో? ఈ పాపిష్టి వేషం వేయించ టానికా తన బిడ్డను తీసుకెళ్ళింది?'

'సైలెన్స్... ఏక్షన్...' విజిల్ శబ్దం.

కెమెరా పనిచేస్తున్నట్లు గుర్ మంటోంది.

'వాసూ, నా తండ్రీ. ఎక్కడరా? ఎక్కడరా నువ్వు? ఈ పాపిష్టి వేషాలు వద్దు నీకు. ఇంటికి పోదాం రారా నాయనా'

రాజమ్మ అరుస్తూ పిల్లల దగ్గరికి పరిగెత్తింది. ఒక్కొక్కరినీ ఆత్రంగా చూస్తోంది. "వాసూ... నా తండ్రీ వాసూ" అని అరుస్తోంది.

'కట్... కట్..."

కెమెరా ఆగిపోయింది.

'ఎవరామె? సెట్ లోనుంచి నెట్టేయండి. గెంటేయ్యండి' పది గొంతులూ అరిచాయి ఒక్కసారిగా.

'ఎవర్రా నన్ను నెట్టేది? కసాయివాళ్ళు చచ్చిన పశువులతో వ్యాపారం చేస్తారు. కానీ మీరు బ్రతికున్న అభం శుభం తెలియని నా పిల్లల్ని చంపి వ్యాపారం చేస్తున్నారు కదరా? మీ సినిమాలు కాలిపోనూ. నా బిడ్డతో మీరు వ్యాపారం చెయ్యటం నేను సహించను. నా వాసును నాకు అప్పచెప్పండి'

ప్రొడక్షన్ మేనేజర్ ఆమె దగ్గరికి పరుగున వచ్చాడు.

'అమ్మా. ఆ పిల్ల లెవరూ చనిపోలేదు. అదంతా నటన"-

'ఛీ! నీ నటన నల్ల బొగ్గులుకానూ! బిడ్డ కాలిగోరుకు దెబ్బ తగిలితేనే తల్లి మనసు తల్లడిల్లి పోతుందే- ఇక తన బిడ్డ కాళ్ళు పోయాయనీ, కళ్ళు పోయాయనీ, చనిపోయాడన్న ఊహను ఏ తల్లి భరించగలదు? నా బిడ్డకు ఏక్సిడెంట్ జరిగిందన్న అశుభమైన ఆలోచనే నేను భరించలేను. నా వాసును నాకు అప్పగించుముందు.'

ప్రొడక్షన్ మేనేజర్ దర్శకుడివైపు చూశాడు.

'సర్.. హీరోయిన్ కొడుకు స్నేహితుడి



## రంభ

అసలు పేరు విజయలక్ష్మి.

అవకాశం ఉంటే విజయవాడ (రంభ స్వంతూరు)కు వెళ్ళి మా స్నేహితురాళ్ళను చూసి వస్తానని చిన్నపిల్లలా మాట్లాడేరంభ మొదటి చిత్రం ఆ ఒక్కటీ అడక్కు. నా కింకా ప్రేమించే లేదా పెళ్ళాడే, వయసు రాలేదని చెబుతోన్న రంభకు సరిగమలు చిత్రంలోని తనపాత్ర బాగా నచ్చిందట. అలాంటి పెర్ఫామెన్స్‌కు అవకాశం వుండే పాత్రలు పోషించాలని వుందంటుంది.

ఉజ్వల

వేషం వేస్తోన్న కుర్రాడిపేరే వాసు! అతడి సీనే ఇప్పుడు షూట్ చేయబోతున్నాం.'

దర్శకుడు ఒక్కక్షణం ఆలోచించాడు. ఆ కుర్రాడు బాగా ఏక్ట్ చేస్తున్నాడు. మళ్ళీ అలాంటి కుర్రాడిని రాత్రికి రాత్రి సంపాదించటం కష్టం. అతడు వెళ్ళిపోతే బోలెడు నష్టం. మొత్తం షెడ్యూల్ అప్‌సెట్ అవుతుంది.

'అమ్మా ఆవేశపడకు. నేను ఈ సినిమా దర్శకుడిని. నాపేరు వినే ఉంటారు. చిత్రారావు. నీ కొడుకు ఈ కుర్రాళ్ళలో లేడు. అతనికి పెద్ద వేషం ఇచ్చాం. ఇప్పుడు అతని సీనునే షూట్ చేయ్యబోతున్నాం. నువ్వు అతడిని తీసుకుపోతే మాకు కొన్ని లక్షల నష్టం. షూటింగ్ ఒక్క అరగంటలో అయిపోతుంది. ఆ తర్వాత నీ కొడుకునూ నిన్నూ కార్లో ఇంటికి పంపిస్తాను. అలా కూర్చుని షూటింగ్ నువ్వు కూడా చూడు. వచ్చే సినిమాలో మీ వాసుకు మంచి వేషం ఇస్తాను.

'వద్దు. మీ వేషాలూ వద్దు. ఈ సినిమాలూ వద్దు. ఈ మాయబతుకు వద్దు నా కొడుక్కి... వాడు బాగా చదువుకోవాలి. గొప్పవాడు కావాలి. అది అసలు గొప్పతనం.'

'అలాగే. నీ ఇష్టప్రకారమే కానీయమ్మ. కానీ ఈ సారికి వాడిని ఆ[illegible]సేపు వదులు. లేకపోతే నేను మునిగి పోతాను. సర్వనాశనమయి పోతాను. హీరోయిన్‌ను తెల్లారేలోగా మద్రాసు పంపించాలి. నీ కాళ్ళు పట్టుకొంటానమ్మా...' ప్రొడ్యూసర్ ఆమె కాళ్ళు పట్టుకున్నంత పని చేశాడు.

మొత్తం మీద అంతా కల్సి ఆమెను శాంతింప చేసారు. ఆమెను కుర్చీలో కూర్చో పెట్టేరు.

మళ్ళీ షూటింగ్ ఆరంభమయింది.

'రెడీ... యాక్షన్...'

సెట్ మీద లైట్స్ ఫోకస్ అయ్యాయి.

బస్ వెనుక వైపు కొండ దిగువన వున్న చెట్ల మధ్య నుంచి ఓ కుర్రాడు బాధతో మూలుగుతూ లేస్తూ మెల్లగా వస్తున్నాడు.

ఆ దృశ్యం రాజమ్మకు కనపడకుండా ఆమెకూ సీనుకూ మధ్య అడ్డంగా ముగ్గురు వచ్చి ఏదోపని చేస్తున్నట్లు నిలబడ్డారు.

ఆ కుర్రాడు క్రమంగా దగ్గరయ్యాడు. అతడిని హీరోయిన్ చూసింది.

'అదుగో భాను. సురేష్ స్నేహితుడు' అంటూ హీరోయిన్ భాను దగ్గరికి పరుగెత్తింది.

'భానూ. ఎలావున్నావ్? దెబ్బలు బలంగా తగల్లేదుకదా? మా అబ్బాయి సురేష్‌కు ఏమయింది? ఎలా వున్నాడు? నీకేమైనా తెల్సా?' హీరోయిన్ ఆత్రంగా అడిగింది.

'సురేష్ సంగతి చెప్పటానికే వచ్చానమ్మా నేను. బస్సులో మేమిద్దరం ప్రక్కనే కూర్చున్నాం. ఏక్సిడేంట్ తర్వాత ఇద్దరం ఒకే చోట పడ్డాం. సురేష్‌కి గాయాలు తగల్లేదు. కానీ స్పృహలేకుండా చెట్లమధ్య పడివున్నాడు. నాకు స్పృహ పోలేదు. కానీ గాయాలు బలంగా తగిలేయి. ఎలాగోలా మీకు ఈ విషయం చెప్పిపోదామని వచ్చాను. మీరు త్వరగా వెళ్ళి సురేష్‌ని రక్షించుకోండి. అమ్మా... అమ్మా...' అతను బాధతో అరిచాడు. గిలగిల కొట్టుకో సాగేడు.

ఉలిక్కి పడింది రాజమ్మ. ఎదురుగ్గా చూస్తే ముగ్గురు మనుష్యుల గోడ.

కానీ ఆ గొంతు... ఆ పిలుపు... 'అమ్మా... అమ్మా'... వాసు పిలుస్తున్నట్లే ఉంది. ఏదో స్పర్శ! మాతృస్పర్శ. గుండెను మీటింది. ఆమెను ముందుకు తోసింది.

'నాన్నా... నేనిక్కడే వున్నానురా. నీ అమ్మను... వస్తున్నాన్రా?' ఆమె మనుష్యుల గోడను ఛేదించుకొని వాసు దగ్గర కెళ్ళింది. అతడిని కౌగిలించుకొంది.

'కట్... కట్...'

'నాన్నా, నీకేం దెబ్బలు తగల్లేదుకదా?' అతడి శరీరాన్నంతా ఆప్యాయంగా తడుముతూ అంది.

'నాకేం దెబ్బలు తగల్లేదమ్మా. కానీ నాకీ సినిమా వాతావరణం నచ్చలేదమ్మా. నాకు స్కూలే బాగుంది. ఇంటికెళ్దాం పదమ్మా...'

'అలాగే నాన్నా. పదవెళ్దాం' రక్త సిక్తమైన అతని బట్టల్ని తీసి పారేస్తూ అందామె. చీరెచించి అతడికి గోచీని అమర్చింది.

'పదనాన్నా. వెళ్దాం...'

ఆమె కొడుకు చెయ్యి పట్టుకొని బయటికి తీసుకెళ్తోంది.

'షూటింగ్... నా షెడ్యూలు...' డైరెక్టర్ ఏడ్చినట్లుగా అరిచేడు.

'డబ్బు...డబ్బు... నా కొంప మునిగింది' ప్రొడ్యూసర్ ఏడిచాడు.

ప్రొడక్షన్ మేనేజర్ రాజమ్మ దగ్గరకు రాబోయాడు.

'ఇవిగో... నీవు ఇచ్చిన రెండు వందల రూపాయలు...' ఆమె రెండువందల రూపాయల నోట్లను అతని వైపు విసిరి వేసింది.

'పిల్లల జీవితాల్తో, తల్లుల సెంటిమెంట్లతో మరెప్పుడూ ఆడుకోకండి' గర్జించినట్లు అంది. హుందాగా కొడుకుని తీసుకుని బయటికి వెళ్ళి కారు ఎక్కింది.

ఆమెను ఆపే ధైర్యం ఎవరికుంది?

'కట్... కట్...' అని జుట్టు పీక్కొంటూ అరిచాడు ప్రొడ్యూసర్!

★ ★ ★



# న్యాయ దర్శనం

ఏ. శ్రీధర్

ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ ఏదో ఒకరోజు తప్పకుండా ఆసుపత్రికి వెళ్ళడం పరిపాటి. అలాగే ప్రతి పౌరుడూ ఏదో ఒక సందర్భంలో కోర్టుకి వెళ్ళవలసి వస్తుందంటే మనలో కొందరు దీనికి అంగీకరించక పోవచ్చు.

'మేము చాలామంది ఏరోజూ కోర్టుకి పోలేదు, మేము వివాదాలకు అతీతంగా చాలా దూరంగా ఉంటాం' అని అంటుంటారు.

అది నిజమే కానీ మనంతటగా మనం కోర్టుకు రావడం గానీ, కోర్టులో కేసు దాఖలు చేయడంగానీ జరగకున్నా కొన్నిసార్లు ఇతరులే మనల్ని కోర్టుకేసుల్లోకి లాగి ఇబ్బంది పెట్టొచ్చు.

మనకు ఇష్టం లేకపోయినప్పటికీ కోర్టు సమన్ చూసి మనం కోర్టులో తప్పక హాజరు కావలసిన పరిస్థితి ఏర్పడవచ్చు. మనం కోర్టుకి హాజరవ్వవలసి వుంటే, మనం సంబంధిత కోర్టుకేసులో వాదిగానీ, ప్రతి వాదిగానీ అయి వుండక్కరలేదు. తప్పనిసరి పరిస్థితుల్లోనో లేదా మనం చట్టం మీద, న్యాయం మీద గౌరవంతోనో లేదా ఎవరో ఒకరి తరపున సాక్ష్యం చెప్పడానికో వెళ్ళవలసి వుంటుంది.

చాలా మంది కోర్టుకి వెళ్ళడమంటే ఎంతో సిగ్గుగా, నామోషీగా భావిస్తూ ఉంటారు. కానీ ఆ భావన చాలా తప్పు! మనం ముద్దాయిగా కోర్టుకి వచ్చి, మనమీద మోపబడిన అభియోగం నిరూపించబడినప్పుడు మనం నామోషీ, సిగ్గు పడటంలో అర్థం ఉంది గానీ ఏదో ఒక కేసులో సాక్ష్యం చెప్పడానికి వచ్చినప్పుడు లేదా మన మీద ఎవరైనా అక్రమంగా కేసు బనాయించినప్పుడు మనం కోర్టుకి రావడానికి నామోషీగా భావించడం అనవసరం.

జీవితంలో ప్రతి వ్యక్తీ ఏదో ఒక రోజు ఒక్కోసారి అనుకోకుండా అకస్మాత్తుగా కోర్టుకి హాజరు కావలసి ఉంటుంది కాబట్టి ప్రతి పౌరుడూ చట్టం గురించి, న్యాయం గురించి, కోర్టులూ, కోర్టు కేసుల గురించి తెలుసుకోవడం అవసరం. అలా తెలుసుకుని ఉండటం వల్ల మనకు అవసరమైనప్పుడు ఎంతో మేలు జరగడమే కాకుండా చట్టప్రకారం ఏది ఎప్పుడు ఎలా చేయాలో మనకు అవగతమవుతుంది. అలా కాకుండా మనం కోర్టులకి, చట్టాలకు దూరంగా ఉంటూ అవేవో మనకు సంబంధం లేనివి అనుకుంటే అది ఒక్కోసారి మనకే నష్టం కలగవచ్చు!

చట్టాలను న్యాయమూర్తులూ, మేధావులూ, న్యాయవాదులే కాకుండా అందరూ చదవాలి! అలా చదవడం మూలంగా ప్రతి చిన్న సమస్యకీ దాని పరిష్కారానికి మనం న్యాయవాది దగ్గరకు పరుగుతీయవలసిన అవసరం ఉండదు.

ఈ రోజుల్లో ప్రతి పత్రికలోనూ న్యాయ సలహాలు మనకు దర్శనమిస్తుంటాయి. పలువురు పాఠకుల ప్రశ్నలకు సమాధానంగా 'ఈ సమస్యకు మీరు కోర్టుని ఆశ్రయించినట్లయితే మీకు న్యాయం చేకూరుతుంది.' అని ఉంటుంది. నిజానికి దాని వల్ల ఆ పాఠకుడి ప్రశ్నకు న్యాయం చేకూరనట్లే!

ఎలా కోర్టుకి వెళ్ళాలి, ఎవర్ని మొదట ఎంతకాలం లోపల సంప్రదించాలి, కేసు ఎక్కడ ఏ విధంగా దాఖలు చేయాలి, దానికి ఎంత సమయం పడుతుంది, ఖర్చు సుమారుగా ఎంతవుతుంది' అనే వాటికి పత్రికాముఖంగా సమాధానాలు ఇచ్చినపుడే ఆ పాఠకులకు న్యాయ సంబంధమైన చట్టాల పట్ల ఒక అవగాహన ఏర్పడుతుంది!

ఇలాంటి విషయాలన్నీ దృష్టిలో పెట్టుకుని 'న్యాయదర్శనం' శీర్షిక ద్వారా రాబోయే సంచికల్లో ఏదో ఒక చట్టాన్ని అందరికీ అవగతమయ్యేలా పాఠకులకు అందిస్తున్నామని చెప్పడానికి సంతోషిస్తున్నాము.

ఏ. శ్రీధర్, అడ్వకేట్,
ఇం. నెం. 5-54, భవానీ నగర్,
దిల్‌షుక్ నగర్,
హైదరాబాద్.